# తెలంగాణ కానుక

www.telanganakanuka.com | RNI NO:TELTEL/2023/85625 | తెలుగు దినపత్రిక

హైదరాబాద్ - రంగారెడ్డి | శుక్రవారం | 17-04-2026 | సంపుటి : 4 | సంచిక: 105 | పేజీలు: 8 | వెల: రూ.4


## రాజ్యసభ ఎంపీగా వేం నరేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం



రాజ్యసభ ఎంపీగా కాంగ్రెస్ నేత వేం నరేందర్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. తన మీద నమ్మకంతో రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమస్యలు, రాష్ట్ర హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పోరాటం చేస్తానని అన్నారు.

### మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ సహా

# 3 బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం



- చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం
- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారాం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి
- చర్చకు 207 మంది ఎంపీల మద్దతు
- 18 గంటల చర్చ తర్వాత నేడు సాయంత్రం ఓటింగ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** దేశంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు నేడు పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియో జకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారం భమైన తర్వాత కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ మిగతా 2వ పేజీలో

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే మిగతా 3వ పేజీలో

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలియ చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే మిగతా 2వ పేజీలో

# తెలంగాణకు 26 ఏపీకి 38 పెరిగిన లోక్‌సభ సీట్లు



- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** డీలిమిటేష న్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి మిగతా 3వ పేజీలో

## రోమాంటిక్ మోసగాడు

- 500 మంది మహిళలను మోసం చేసి రూ.2 కోట్ల దోపిడీ..
- నిందితుడు అరెస్ట్



**పశ్చిమ బెంగాల్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** పశ్చిమ బెంగాల్‌లో ఓ ఘరానా మోసగాడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడు ఏకంగా 500 మంది మహిళల్ని మోసం చేశాడు. వారి వద్ద నుంచి దాదాపు రూ.2 కోట్లకుపైగా మోసానికి పాల్పడ్డాడు. పశ్చిమ బెంగాల్, నార్త్ 24 పరగణాస్ ప్రాంతానికి చెందిన ఆనంద్ కుమార్ (35) పలు మోసాలకు పాల్పడ్డాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సౌత్-వెస్ట్ జిల్లా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నిందితుడు హనీ ట్రాపింగ్, రొమాన్స్ స్కామ్స్, మిగతా 3వ పేజీలో

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే


- బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్



మిగతా 3వ పేజీలో

### రాష్ట్రంలో విపరీతంగా పెరుగుతున్న

# సైబర్ నేరాలు



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** డిజిటల్ కరెన్సీ వాడకం విపరీతంగా పెరిగింది. దానితోపాటే సైబర్ నేరగాళ్లకు దోపిడీ ఈజీ అయ్యింది. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం.. ఇలా రకరకాల యాప్స్ వాడుతున్న ప్రజలంతా డేంజర్ జోన్ లోనే ఉన్నట్లు కనిపిస్తున్నది. వాట్సాప్, మెయిల్, ట్విట్టర్, ఫేస్ బుక్, థ్రెడ్స్ వంటి సోషల్ మీడియా అకౌంట్స్ కి గుర్తు తెలియని లింక్స్ వస్తున్నాయి. వాటిని క్లిక్ చేస్తే చాలు.. అకౌంట్లో ఉన్న డబ్బులన్నీ మాయమవుతున్నాయి. ఇది కేవలం నిరక్షరాస్యులకే పరిమితం కాలేదు. రోజూ స్మార్ట్ ఫోన్ వాడే విద్యావంతులు, ప్రముఖులు సైతం సైబర్ కేటుగాళ్ల వలలో పడి బలవుతున్నారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ రోజుకో తీరున పోస్టర్ రిలీజ్ అలర్ట్స్ పంపిస్తున్నారు. కానీ నేరగాళ్లు ప్రతి రోజూ కొత్త పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నారు. తలుపులు బద్దలు కొట్టే పని లేకుండానే డిజిటల్ దొంగలు అదృశ్యంగా దోచేస్తున్నారు. ఏది క్లిక్ చేయకపోయినా.. నా అకౌంట్లో డబ్బులు మాయమయ్యాయంటూ మిగతా 3వ పేజీలో

## మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

- ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు
- బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్
- 815 లోక్‌సభ సీట్లలో... 272 సీట్లు మహిళలకే



**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** మహిళా రిజర్వేషన్ బిల్లులపై లోక్‌సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడారు. 2023లో పాసైన మహిళా రిజర్వేషన్ విధానాన్ని .. జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత అమలు చేయనున్నట్లు చెప్పారు. లోక్‌సభలో సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచనున్నట్లు చెప్పారు. 815 సీట్లకు ఆ సంఖ్య చేరుకోనున్నట్లు తెలిపారు. కోటాలో భాగంగా 272 సీట్లను మహిళలకు రిజర్వేషన్ కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. దీని వల్ల ఏ రాష్ట్రం కూడా తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోదు అని, ప్రస్తుతం ఉన్న ఆయా రాష్ట్రాల సామర్థ్యం మిగతా 3వ పేజీలో

# తెలంగాలో భానుడు భగభగ

- పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- తెలుగు రాష్ట్రాల్లో ఠారెత్తిస్తున్న ఎండలు..
- ఏపీలో 275 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు ..
- ఇవాళ 43-44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం..
- తెలంగాణలోనూ మండిపోతున్న ఉష్ణోగ్రతలు..
- పలు ప్రాంతాల్లో 41-45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు..
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** నిప్పులల కొలిమి.. నిప్పుల కుంపటి.. ఈ పదాలకు అర్థాలు తెలుసుకోవాలనుందా.. ఉదయం 9 గంటలకు అలా రోడ్డెక్కండి చాలు.. అర్థాలు తెలుసుకోవడమే కాదు.. స్పెల్లింగ్ కూడా రాసేస్తారు. అట్టుంటది మనతోని అని భాస్కరుడు భగ్గుమంటుంటే.. ఇవేం ఎండల్రా నాయనా అంటూ జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏప్రిల్‌లోనే రోహిణి రేంజ్‌లో సూర్యప్రతాపం కనిపిస్తోంటే.. ఇంకో మూడు నాలుగు రోజులు ఇళ్లల్లోనే ఉండండి అని అధికారులు అలర్ట్ చేస్తున్నారు. రెయినీ సీజన్‌లో వానలు మిగతా 3వ పేజీలో

## ఇరాన్ చమురుపై ఆంక్షలను కఠినతరం చేసిన అమెరికా



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో టెహ్రాన్ చమురు పరిశ్రమపై ఆంక్షలను కఠినతరం చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశానికి చెందిన ట్రెజరీ డిపార్ట్‌మెంట్ వివరాలను వెల్లడించింది. ఈ ఆంక్షలు ఇరాన్ ఇంధన రవాణా మౌలిక సదుపాయాలు, రెండు మిగతా 3వ పేజీలో

## రేవంత్ రెడ్డి వైషమ్యాలు సృష్టిస్తున్నారు

- డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు
- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** డీలిమిటేషన్ పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్ రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడారు. “కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ మిగతా 3వ పేజీలో

CMYK

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా?

అంబేడ్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేడ్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

### తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే

# దేశానికి మనం ఇచ్చే గౌరవం



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవం అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో మోదీ ఎక్స్ ద్వారా స్పందించారు. పార్లమెంటులో ప్రత్యేక సమావేశాలు జరుతున్న సందర్భంగా మహిళా సాధికారత దిశగా మరో చారిత్రక అడుగు వేసేందుకు మన దేశం సిద్ధంగా ఉంది. సోదరీమణులు, తల్లులపై మనం చూపించే గౌరవమే.. దేశానికి మనమిచ్చే గౌరవం. ఇదే స్ఫూర్తితో, దృఢ నిశ్చయంతో మనమంతా ముందుకుసాగుదాం అని మోదీ ఆయన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ తక్షణ అమలు, నియోజకవర్గాల పునర్విభజన, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు.. ఈ మూడు బిల్లులను కేంద్రం పార్లమెంట్లో ప్రవేశపెట్టనుంది. పార్లమెంట్ ఉభయ సభలు మూడు రోజుల్లో మూడు బిల్లులపై చర్చించి ఆమోదించనున్నాయి. వీటి ఆమోదం కోసం కేంద్రం బడ్జెట్ సమావేశాలను పొడిగించింది. మహిళా రిజర్వేషన్ను తక్షణమే అమలుచేసేందుకు అధికార, విపక్షాలు సమ్మతించనున్నట్టు సమాచారం. కాగా, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. లోక్సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# రోమాంటిక్ మోసగాడు



**మొదటిపేజీ తరువాత :** ఆన్‌లైన్ బ్లాక్‌మెయిల్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ సహా అనేక నేరాలకు పాల్పడ్డాడు.డేటింగ్ యాప్స్, సోషల్ మీడియా, మ్యాట్రిమోనియల్ సైట్లలో ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసుకునేవాడు. డాక్టర్, లాయర్, సినీ నిర్మాత, వ్యాపారవేత్త, ఇలా అనేక వృత్తులు చేస్తున్నట్లు మహిళల్ని నమ్మించేవాడు. అవి నమ్మి దగ్గరైన మహిళల నుంచి రకరకాలుగా డబ్బులు కొట్టేసేవాడు. కొంతమందిని పెళ్లి చేసుకుని డబ్బు తీసుకుని మోసం చేయడం, ఇంకొందరికి మెడికల్ ఎమర్జెన్సీ ఉందని నమ్మించి మోసం చేయడం, వ్యాపారంలో నష్టపోయానని, ఇతర కారణాలను సాకుగా చూపి డబ్బులు తీసుకునేవాడు. ఇలా దాదాపు 500 మంది మహిళల్ని టార్గెట్ చేసి వారి వద్ద నుంచి రూ.2 కోట్ల వరకు వసూలు చేశాడు. అంతేకాదు, తనను నమ్మి దగ్గరైన మహిళల ఫొటోలు, వీడియోలు కూడా తీసి వారిని బ్లాక్‌మెయిల్ చేసేవాడు. ఆ ఫొటోలు, వీడియోల్ని సోషల్ మీడియాలో, ఇతర సైట్లలో పెడతానని బెదిరించేవాడు. ఇటీవల అతడిపై ఒక మహిళ ఫిర్యాదు చేయడంతో ఈ తతంగం అంతా బయటపడింది. గతంలో కూడా అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. తాజాగా ఒక మహిళ తనను వైభవ్ అరోరా పేరుతో ఆనంద్ మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా తనను సంప్రదించడాని తెలిపింది. ఈ అకౌంట్స్ ఆధారంగా ఆరా తీయగా, దీని వెనుక పెద్ద వ్యవహారమే ఉందని పోలీసులు గుర్తించారు. మహిళల్ని మోసం చేసేందుకు అతడు వివిధ మొబైల్స్ వాడేవాడు. అతడి దగ్గరి నుంచి పోలీసులు నాలుగు సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణ జరుగుతోంది

# తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు పక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు.

### మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ సహా

# 3బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం



**మొదటిపేజీ తరువాత:** ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవిజోను సస్పెండ్ చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘవాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని శుక్రవారం (ఏప్రిల్ 11) సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతోపాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ-అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3 వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి



**మొదటిపేజీ తరువాత :** అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

# ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

### మహిళా బిల్లుపై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ అక్కసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

# రాష్ట్రంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది

- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- త్వరలో ముదిరాజులకు శుభవార్త: జ్ఞానేశ్వర్

**హైదరాబాద్ ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ముదిరాజులను రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గంగా ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. గురువారం కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థలం వద్ద జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే , రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, కులగణన ద్వారా ముదిరాజ్ సమాజ స్థాయిని స్పష్టంగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం గణాంకాల ప్రకటన మాత్రమే కాకుండా, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గుర్తింపుకు నాంది పలికిన నిర్ణయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, అనంతరం కులగణన నిర్వహించి ముదిరాజులే అత్యధిక జనాభా కలిగిన వర్గమని అధికారికంగా ప్రకటించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇదే కొనసాగింపులో, ముదిరాజ్ సమాజానికి పూర్తి న్యాయం జరిగేలా బీసీ–డి నుంచి బీసీ–ఏ కేటగిరీకి మార్పు కూడా త్వరలోనే ప్రభుత్వం అమలు చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.



కులగణన ప్రక్రియను పూర్తి చేసి వివరాలను అధికారికంగా ప్రకటించే వరకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల పాత్రను ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి వల్లే ఈ రోజు ముదిరాజ్ సమాజం గర్వంగా తలెత్తుకునే స్థితి వచ్చిందని అన్నారు. ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరింత బలపడే అవకాశాలు ఉన్నాయని చైర్మన్ స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే గారు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



కులగణన వివరాలు వెలువడిన నేపథ్యంలో, బీసీ కమిషన్ తక్షణమే స్పందించి ముదిరాజులను బీసీ–డి నుంచి బీసీ–ఏ కేటగిరీకి మార్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని కోరారు. సమాజానికి న్యాయం జరిగే దిశగా ప్రభుత్వం త్వరలోనే శుభవార్త అందిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, దాని తొలి చైర్మన్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను సమాజానికి ఉపయోగపడేలా పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్ ముదిరాజ్ జగన్మోహన్ ముదిరాజ్ మాజీ ఐ ఎ ఎస్ తలారి మల్లేష్ ముదిరాజ్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చొప్పరి శంకర్ ముదిరాజ్ ,పిట్ల మోహన్ ముదిరాజ్ బలరాం ముదిరాజ్ ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు, ముదిరాజ్ ముఖ్య నాయకులు మరియు ముదిరాజ్ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

**తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు**



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్–భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు పక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్టాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు.

# ప్రభుత్వ భూమిలో..అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి

## మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన పన్నెండు మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**తాండూర్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 130లో 36గుంటల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిలో అమీర్ అబ్దుల్లా అనే వ్యక్తి 16గుంటల భూమిలో కమర్శియల్ కంప్లెక్స్ నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. రాత్రి సమయంలో అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. అదేవిదంగా సర్వే నెంబర్ 111లో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ఈ సందర్బంగా అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పన్నెండు మంది బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు కమిషనర్ కి గురు వారం ఫిర్యాదు చేశారు.

# ఉత్తర ప్రదేశ్ హోం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాసుల సురేష్



**మహేశ్వరం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్ ఉత్తరప్రదేశ్ హోంమంత్రి ధర్మవీర్ ప్రజాపతిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో పరస్పర అభివృద్ధి అంశాలు,ప్రజా సమస్యలు మరియు పరిపాలనకు సంబంధించిన విషయాలపై చర్చ జరిగినట్లు తెలియజేశారు. రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడాలని కాసుల సురేష్ ఆకాంక్షించారు. మంత్రి ధర్మవీర్ ప్రజాపతి కూడా కాసుల సురేష్ ని అభినందిస్తూ,ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం: గడ్డం శేఖర్ యాదవ్

**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శేఖర్ యాదవ్**



**శంషాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ఉ శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనా--ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నర్కుడ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రతి కాలనీకి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు మాజీ ఎంపీటీసీలు అశోక్, శ్రీనివాస్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, చౌట రాజు, లింగం నవీన్, బుర్కుంటా నగేష్, పర్వతం వినోద్, రక్షిత్, గణేష్, శ్రీకాంత్ గౌడ్, నాయకులు నీరటి కృష్ణ, గుండాల విశ్వనాథ్, టి కుమార్ గౌడ్, ప్రభు, మల్లేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తేజస్వి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** పార్లమెంట్ వేదికగా బీజేపీ సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు 15వ లోక్‌సభలో తాను పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి ఓటు వేశానని ఆయన గుర్తుచేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ ఏర్పాటుతో పోల్చడం నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా అవమానించడమేనని ఆయన అన్నారు ఎంతోమంది అమరుల త్యాగాలు ప్రజల దీక్షలు దీర్ఘకాల ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని స్పష్టం చేశారు కే చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన పోరాటంతో ఈ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పూర్తిగా చట్టబద్ధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని దానిని తక్కువ చేసి చూపించేలా వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు ప్రజాస్వామ్యంలో ప్రతి రాష్ట్రానికి గౌరవం ఇవ్వాలని, ఇలాంటి వ్యాఖ్యలు దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తాయని అన్నారు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండి స్పందించకపోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు తెలంగాణ గౌరవాన్ని కాపాడే విషయంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై నిలబడాలని సూచించారు ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో.. కాంగ్రెస్ పార్టీలో చేరిన నవల్గ సర్పంచ్, వార్డ్ సభ్యులు



**తాండూర్ , ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బషీరాబాద్ మండలం నవల్గ గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, వార్డు సభ్యులు గురువారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసిరావడం సంతోషకరమైన విషయమన్నారు. అందరూ ఐక్యమత్యంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా తన సహకారం ఎల్లప్పుడు ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, ఎఎంసి చైర్మన్ మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, శంకరప్ప, వెంకట్రాం రెడ్డి, చందర్, యువ నాయకులు అనిల్ కుమార్, సతీష్, లాలప్ప, వెంకటప్ప, శాంతి, పలువురు సర్పంచ్ లు, నాయకులు ఉన్నారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు
- చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు
- లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ... చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

**పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్‌ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్టాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.**

# ఎంపియుపియస్ రంగాపురం పాఠశాల పంతుళ్లు సమయానికి రారు -సమయానికి పోరు.

**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బయ్యారం మండలం జగ్గుతండ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ఈ పాఠశాలలో తొమ్మిది మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహి స్తున్నారు. కానీ ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించకపో వడంతో వారికి వారే యమునా తీరం అన్నట్టుగా ఉంది పరిస్థితి.ఈ ఉపాధ్యాయులు ఏ ఒక్క రోజు కూడా సమయానికి పాఠశాలకు హాజరు కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గురువారం ఉదయం పాఠశాల ప్రార్ధనలో తొమ్మిది మంది ఉపాధ్యాయులకు ఐదుగురు మాత్రమే హాజరు అయ్యారు.మిగతా నలుగురు హాజరు అవ్వలేదు.హాజరు కానీ వారిలో ప్రధానోపాధ్యాయులు బానోత్ లింగ్యా,రాంబాబు, కుమారి,లక్ష్మి నారాయణ వీరు ప్రార్ధన సమయంలో పాఠశాలలో లేరు.ఈ పాఠశాలలో పని చేసే పంతుళ్ళు వరంగల్,ఖమ్మం నుండి ట్రైన్ సమయానికి పాఠశాలకు వస్తూ పోతు ఉంటారు..కానీ పాఠశాల సమయపాలన మాత్రం పాటించరు.. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు బానోత్ లింగ్యా వీరు పాఠశాలకు రారు,తోటి




ఉపాధ్యాయులు సమయానికి రాకున్నా పట్టించుకోరు..దీనిని బట్టి చూస్తే ఉపాధ్యాయులు ఏ రోజు కూడా పాఠశాల సమయపాలన పాటించడం లేదనేది నిర్ధారణ అవుతుంది.-ఉపాధ్యాయులు తీరుపై విద్యార్థుల తల్లిదండ్రుల అసహనం.. జగ్గుతండ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయానికి రారని మీడియా ద్వారా ఉన్నత అధికారులకు తెలిసేలా చూడాలని మీడియా ప్రతినిధుల ముందు వాపోయారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉండటం మూలంగానే ప్రవేటు పాఠశాల వైపు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి వచ్చి విద్యార్థులు విద్య నేర్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. జగ్గుతండ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎంతో పాటు మిగతా ఉపాధ్యాయులు అందరూ కూడా సమయపాలన పాటించడం లేదని,గురువారం ఉదయం మీడియా సభ్యులు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రావడం లేదన్న విషయం వెలుగులోకి వచ్చింది.పాఠశాలకు సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండి పడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటు న్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సీబీఎస్‌ఈ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు 100% విజయం

**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** ప్రార్థనా మణికొండ నేతృత్వంలో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ సీబీఎస్ఈ 10వ తరగతిలో 100% విజయ దుందుభి మ్రోగించి అనూహ్య ఫలితాలు సాధించింది. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్, హిమాయత్ నగర్ కి చెందిన చీఫ్ ప్యాట్రన్ వేద కుమార్ మణికొండ, డైరెక్టర్ శ్రీమతి ప్రార్ధనా మణికొండ నేతృత్వంలో సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో 100% విజయాన్ని సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. తల్లిదండ్రుల సమక్షంలో ఆనందంగా ఉన్న విద్యార్థులను సత్కరిస్తూ శ్రీమతి ప్రార్ధనా మణికొండ మాట్లాడుతూ.. "విజయం అనేది నిరంతర శ్రమ, బలమైన పునాది, మరియు నిరంతర అభ్యాసానికి ప్రతిబింబం. ఇది అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు, కృషిశీల గల విద్యార్థులు, వారికి సదా సహకరించే తల్లిదండ్రులు మరియు సమర్థవం





తమైన విద్యా వ్యూహాల సమన్వయంతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ సంవత్సరం 100% ఫలితం ప్రత్యేకమైనది, ఎందకంటే మొత్తం శాతం అత్యంత ఉన్నతంగా ఉండి, అనేక మంది విద్యార్థులు అధిక మార్కుల శ్రేణిలో నిలిచారు. ఈ అద్భుతమైన ఫలితాలు పాఠశాల యొక్క సూత్రపరమైన అవగాహన, నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణ మరియు సమగ్ర విద్య పట్ల ఉన్న నిబద్ధతనం ప్రతిబింబిస్తున్నాయి. ఈ విజయాలను క్రమబద్ధమైన పునశ్చరణ ప్రణాళికలు మరియు గణితంలో అదనపు సహాయం అవసరమైన విద్యార్థులకు ఉచిత రెమిడియల్ తరగతుల వంటి ప్రత్యేక చర్యలు మరింత బలోపేతం చేశాయి" అని తెలిపారు. ఈ అద్భుత విజయానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు యాజమాన్యం కలసి చేసిన కృషి ప్రధాన కారణమని చెప్పారు. ఆమె దూరదృష్టి గల నాయకత్వంలో ఈ విద్యాసంస్థ ప్రగతి మార్గంలో ముందుకు సాగుతూ నిరంతరంగా అభివృద్ధి చెందంతోంది.విజయ యాత్ర శ్రీమతి ప్రార్ధనా మణికొండ నాయకత్వంలో పాఠశాల ఈ విజయయాత్రను కొనసాగిస్తోంది. స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపల్స్ రేఖ రావు , ఫాతిమా కాజిమ్ లో విద్యార్థులను వారి యొక్క అద్భుత ఫలితాల పై అభినందించారు.

# పూలే ద్విశత జయంతి కమిటీలో ఆర్. కృష్ణయ్యకు స్థానం

## బీసీ ఉద్యమానికి జాతీయ గౌరవం



**హైదరాబాద్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిర్వహించబడనున్న మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల జాతీయ కమిటీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య (టైగర్ ఆర్. కృష్ణన్న) సభ్యునిగా ఎంపిక కావడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ ప్రతిష్టాత్మక కమిటీలో మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, లోక్‌సభ స్పీకర్‌తో పాటు 34 మంది కేంద్ర మంత్రులు, 25 రాష్ట్రాల ముఖ్యమంత్రులు భాగస్వాములవడం ఈ ఉత్సవాల విస్తృతిని స్పష్టంగా తెలియజేస్తోంది. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగించిన ఆర్. కృష్ణయ్యకు ఈ కమిటీలో స్థానం కల్పించడం గౌరవప్రదమైన నిర్ణయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు. బీసీ ఉద్యమ చరిత్రలో ఆర్. కృష్ణయ్య పోరాటాలు కీలక మలుపు తిప్పాయని ఆయన వివరించారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ విద్యార్థుల కోసం గురుకుల విద్యాసంస్థలు, బీసీ హాస్టల్స్ ఏర్పాటు చేయించడంలో ఆయన పోరాటం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ సంస్థలు పెద్ద ఎత్తున దోహదపడ్డాయని తెలిపారు. అలాగే, బీసీ విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో చైతన్యం పెరిగి, ఆ చైతన్యం వారిని రాజ్యాధికార వైపు దారితీస్తుందనే దృఢ నమ్మకంతో ఆర్. కృష్ణయ్య ఉద్యమాలను ముందుకు నడిపారని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. ఈ దిశగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, కోచింగ్ సదుపాయాలు, హాస్టల్స్ వంటి అనేక సంక్షేమ పథకాలను సాధించడం ఆయన ఉద్యమ విజయాల ప్రతిఫలమని పేర్కొన్నారు. ఈ చర్యలు లక్షలాది బీసీ విద్యార్థుల భవిష్యత్తును మార్చడంతో పాటు, సమాజంలో విద్యా సమానత్వాన్ని బలోపేతం చేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2028 ఏప్రిల్ 11 వరకు కొనసాగనున్న ఈ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పూలే ద్విశత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఈ వేడుకలను విజయవంతం చేయాలని గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. "బీసీలు విద్యతో చైతన్యవంతులై రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్న లక్ష్యంతో సాగిన ఉద్యమం నేడు ఫలితాలను ఇస్తోంది. ఈ వేడుకలు ఆ దిశగా మరింత ప్రేరణనిస్తాయి" అని గుజ్జ సత్యం పేర్కొన్నారు.

# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అస్తిత్వానికే అవమానం: బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

## జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్



**మహేశ్వరం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తేజస్వి సూర్య వాక్యాలు తెలంగాణ అస్తిత్వానికి అవమానం అని కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం విలేఖరులతో మాట్లాడిన ఆయన, ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు ?"తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతి యుతంగా జరిగిన ప్రక్రియ. దీనిని మత ప్రాతిపదికన, తీవ్ర రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య చారిత్రక అజ్ఞానానికే కాక, భారత రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుంది" అని పాండురంగారెడ్డి మండిపడ్డారు. త్యాగాల గడ్డపై చులకన భావం దశాబ్దాల పాటు విద్యార్థులు, యువకులు, రైతులు తమ ప్రాణాలను, భవిష్యత్తును పణంగా పెట్టి సాగించిన మహోన్నత పోరాట ఫలితం నేటి తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. "ఉద్యమకారుల త్యాగాలను, ప్రజల ఆకాంక్షలను చులకన చేస్తూ మాట్లాడటం ఒక పార్లమెంట్ సభ్యుడి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రాంతీయ ఆకాంక్షలను గుర్తించడం భారత సమాఖ్య స్ఫూర్తిలో భాగం, కానీ దానిని అపహాస్యం చేయడం గర్హనీయం" అని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి హెచ్చరిక తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఇప్పటికే ఈ అంశంపై స్పందిస్తూ, తెలంగాణ నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీలు ఈ విషయంలో మౌనం వీడాలని, తేజస్వీ సూర్యతో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేసిన విషయాన్ని పాండురంగారెడ్డి గుర్తు చేశారు. ఉద్యమకారుల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సమాజానికి, ఉద్యమకారులకు తేజస్వీ సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ?పార్లమెంట్ గౌరవాన్ని తగ్గించేలా చేసిన ఈ వ్యాఖ్యలను తక్షణమే పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీలు తమ పార్టీ సహచరుడి వ్యాఖ్యలను ఖండించి, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడాలి. ?తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసే ఏ శక్తినైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొం టామని కప్పాటి పాండురంగారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజా భద్రతే ప్రభుత్వ లక్ష్యం.. 'అరైవ్ అలైవ్'తో ప్రాణ రక్షణ సాధ్యం!

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి
- హెల్మెట్ తప్పనిసరి - ప్రాణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**పెబ్బేరు, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో గురువారం లి'99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లి లో భాగంగా మండల స్థాయి సమీక్ష మరియు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సర్పంచులు, కౌన్సిలర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,మహిళలకు రోడ్డు భద్రతా నియమాలపై ఈ సందర్భంగా విస్తృత అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రజల భద్రతే: జిల్లెల చిన్నారెడ్డి ఈ సందర్భంగా డా. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రజా పాలనలో రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి దిశగా పెబ్బేరు: పెబ్బేరు మండలం






చైతన్యం గల ప్రాంతమని, భవిష్యత్తులో నియోజకవర్గ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నందున ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యత: గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. అజాగ్రత్త వద్దు.. నియమాలు పాటించండి: కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా 26 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను ఖచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు. ఇదే సమయంలో రైతులు ఆధునిక సాగు పద్ధతులు మరియు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని ఆయన కోరారు. నిబంధనల అమలులో రాజీ పడొద్దు: డిఎస్పీ వెంకటేశ్వరరావు

వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రహదారి నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డి.టి.ఓ మానస, కొత్తకోట సి.ఐ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, కార్మిక శాఖాధికారి రవి, బి.సి సంక్షేమ శాఖాధికారి ముజాహిద్, పెబ్బేరు ఎస్.ఐ యుగంధర్ రెడ్డి, ఎం.పి.డి.ఓ రోజా, నాయకులు యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.**

CMYK
CMYK

## ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు



**హనుమకొండ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకరకంటి మోహన్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు.. శు భాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన వేం నరేందర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో, తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మోహన్ గౌడ్ ఆకాంక్షించారు.

## బయ్యారంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్ష



**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రం రైతు వేదికలో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ఎ.శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఎంపిడిఓ చంద్ర మోహన్,తహశీల్దార్ నాగరాజు,మిషన్ భగీరథ ఈఈ కృష్ణ రెడ్డి, వ్యవసాయ అధికారి కే. రాజు,బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలు గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, పౌర సేవల మెరుగుదల, తాగునీటి సరఫరా, శుభ్రత,ఇతర ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు సమగ్రంగా చర్చించారు. పలు సంబంధిత శాఖల పనితీరును పరిశీలించి, వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం.

### శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు ఎమ్మెల్యే



**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేం నరేందర్ రెడ్డి గురువారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,తన మీద నమ్మకంతో రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమస్యలు,రాష్ట్ర హక్కులు,రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పార్లమెంటులో పోరాటం చేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల వికాసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ప్రమాణ స్వీకార అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు ఎంపి వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

## పిఆర్ టీయు సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బయ్యారం మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సంకపల్లి సుమన్ రెడ్డిని గురువారం పిఆర్ టీయు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఆర్ టీయు మండల అధ్యక్షులు మోహన్ నాయక్ సుమన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సుమన్ రెడ్డి నేతృత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి చెందాలని మోహన్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నీలారపు సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో మిర్యాల పెంట సర్పంచ్ అధికారుల తీరుపై ఆగ్రహం



**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా బయ్యారం మండల కేంద్రం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో మిర్యాల పెంట సర్పంచ్ భూక్యా కవిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అంగన్వాడీ టీచర్లు పిల్లలకు సరైన పోషకహారం అందివ్వడం లేదని,గ్రామంలో విద్యుత్ లైన్స్ తెగిపోడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు, అలాగే నూతన పోల్స్ వెయ్యాలని,ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇందిరమ్మ కమిటీ వారు అర్హులకు కాకుండా భూములు ఉన్నవారికి,ట్రాక్టర్ యజమానులకు, ఉద్యోగస్తులకు ఇండ్లు కేటాస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకోచ్చారు.మా గ్రామ పంచాయతీ మండల కేంద్రానికి 30 కిలోమీటర్లు దూరంలో ఉండడం వల్ల అధికారులు మా పంచాయతీ కీ రావడానికి ఇష్టపడడంలేదని అన్నారు.అభివృద్ధి పనుల అమలులో అధికారుల నిర్లక్ష్యంపై ఉందని సర్పంచ్ ఆరోపించారు.మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజీ అవుతుందని అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న వారి నుండి స్పందన లేదన్నారు.మా గ్రామంలో మొక్కజొన్న అధికంగా పండుతుంది, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలని చెబుతున్న సోసైటీ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామాన్ని సందర్శించి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.అధికారులు మా గ్రామ సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కు కంప్లైంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

### మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** వేసవి కాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, పట్టణానికి వచ్చే ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం పెబ్బేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మున్సిపాలిటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా, బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు మంచినీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు.పట్టణంలోని ఇతర ముఖ్య కూడళ్లలో కూడా ప్రజల సౌకర్యార్థం త్వరలోనే తాగునీటి కేంద్రాలను (చలివేంద్రాలను) ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీ కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు జమ్ములమ్మ, పర్వీన్ షకీల్, శివసాయి, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వినయ్, ఆర్టీసీ కంట్రోలర్,మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాత గణేష్ జన్మదిన వేడుకలు



**బయ్యారం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాత గణేష్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.గంధంపల్లిలో తాత గణేష్ ఇంటి వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలో తాత గణేష్ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న పలువురు నాయకులు,కార్యకర్తలు తాత గణేష్ కీ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బయ్యారం మండల అభివృద్ధికీ తాత గణేష్ అన్న మరిన్ని సేవలందించాలని అజ్మీరా సునీల్ నాయక్,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్ కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ నేత నర్సింహ పార్థివదేహానికి నివాళులర్పించి, పాడె మోసిన మాజీ మంత్రి



**పెబ్బేరు, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నమ్మకమైన కార్యకర్త గుడ్ల చిన్న నర్సింహ అకాల మరణం పార్టీకి మరియు వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో నర్సింహ పార్థివదేహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కన్నీటి వీడ్కోలు -- పాడె మోసిన మాజీ మంత్రి అనంతరం నర్సింహ అంతిమ యాత్రలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి, స్వయంగా పాడె మోసి తన అనుచరుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "తెలంగాణ ఉద్యమ కాలం నుండి నర్సింహ నా వెంటే ఉన్నాడు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత అతడిని ఉన్నత స్థాయిలో చూడాలని ఆశించాను. కానీ దురదృష్టవశాత్తు అనారోగ్యం కారణంగా ఆ అవకాశం రాకపోవడం బాధాకరం. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి," అని నిరంజన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబానికి భరోసా నర్సింహ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, వారికి ధైర్యం చెప్పారు. "ఈ కుటుంబానికి నేను పెద్ద దిక్కుగా ఉంటాను. ఏ అవసరం వచ్చినా, అర్ధరాత్రి అయినా సరే నాకు ఫోన్ చేయండి, పార్టీ మీకు అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల అధ్యక్షుడు వనం రాములు, వెంకటస్వామి, ముఖ్య నాయకులు కర్రె స్వామి, రాజశేఖర్, వెంకటేష్, విశ్వరూపం, సాయి, గోపి, బాబు, వీరస్వామి, వడ్డె రమేష్, మాధవరెడ్డి, పాతపల్లి గోవిందు, కొండల్, రామకృష్ణ, గ్రామ నాయకులు ఆనంద్, అల్లిపీర్, బిసన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గట్టుపల్లి లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ



**మహేశ్వరం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ పాల్గొన్నారు మరియు గ్రామ సర్పంచ్ ఎర్ర శంకరయ్య, ఉపసర్పంచ్ ఏనుగొండ అంజయ్య యాదవ్, వార్డు సభ్యులు మరియు అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రశేఖర్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర యాదగిరి,ఎర్ర రాజు, ఎర్ర నరేష్, ఎర్ర ప్రశాంత్, ఎర్ర వినోద్,ఎర్ర మహేందర్, ఆయిలా నరసింహ గౌడ్, ఉమా చంద్రశేఖర్ గౌడ్ ఆయిలా రాజేందర్ గౌడ్, మరియు యువజన సంఘ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుండి మహేశ్వరం డిపో జెఏసి ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపు



**మహేశ్వరం, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం డిపో గేటు వద్ద బస్సులు అన్ని ఆపి ఈనెల 22వ తారీకు నుండి పెద్ద ఎత్తున జేఏసీ ఆధ్వర్యంలో.. సమ్మె నిర్వహించాలని జెసి పిలుపునిచ్చింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలియజేస్తూ.. యొక్క కార్యక్రమంలో జెసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, బాబా, కమలాకర్ గౌడ్, విచ్చేయడం జరిగింది అదేవిధంగా డిపో జెఎస్సి చైర్మన్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ వెంకటేష్ అత్తర్ భాష జితేందర్ ప్రభాకర్ కృష్ణ షరీఫ్ ఏసి సభ్యులందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , నీటి సరఫరాపై అధికారుల పర్యవేక్షణ

- మహిళ బిల్లుకు 100 శాతం మద్దతు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టికరణ
- 2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు వ్యతిరేకం





**తాండూర్, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా హాజరైన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. దొంగ దారిన మళ్ళీ అధికారంలోకి రావడానికే డీలిమిటేషన్ చేస్తుందని.. 2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు వ్యతిరేకం అన్నారు. మహిళ బిల్లుకు 100 శాతం మద్దతు ఇస్తామన్నారు. అశాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న డీలిమిటేషన్ ని వ్యతిరేకిస్తా మన్నారు.డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యా యం జరిగితే పోరాటం చేస్తా మన్నారు.తెలంగాణ దేశానికి (కేంద్రానికి) రూ.5 ఇస్తే, తిరిగి తెలంగాణకు రూ.2 మాత్రమే ఇస్తుందన్నారు.తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కోసం కాగ్నా నుంచి నీటి సరఫరాకు, అన్ని వార్డుల్లో బోర్లు వేసి త్రాగునీరు అందించడానికి తాండూరు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. కౌన్సిల్ లో అన్ని అంశాలపై చర్చించడం జరిగిందని చెప్పారు.మరో వైపు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , నీటి సరఫరాపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు. తాండూరు సమస్యలపై త్వరగా స్పందించి, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాండూరు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో తప్పిన ప్రమాదం

### రన్‌వేపై ఆగివున్న ఆకాశ్ విమానాన్ని ఢీకొన్న స్పైస్‌జెట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్, 16, తెలంగాణ కానుక:** ఢిల్లీ దేశ రాజధాని దిల్లీ ఎయిర్‌పోర్టులో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. రన్‌వేపై ఆగి ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని స్పైస్‌జెట్ విమానం పక్కనుంచి ఢీకొట్టింది. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై ఉంది. అదే సమయంలో పార్కింగ్ వైపు ప్రయాణిస్తున్న స్పైస్‌జెట్ విమానం.. ఆకాశ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమవ్వగా.. ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు




భాగం స్వల్పంగా దెబ్బతింది. ప్రమాదంపై ఆకాశ ఎయిర్ అధికార ప్రతినిధి స్పందించారు. ఈ ఘటనతో ప్రయాణికులు, సిబ్బందిని వెంటనే విమానం నుంచి కిందకు దింపాం. వారి భద్రత మా ప్రథమ ప్రాధాన్యం. ప్రయాణికులను హైదరాబాద్ పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం అని వెల్లడించారు. అటు స్పైస్‌జెట్ కూడా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

CMYK CMYK

# తెలుగు సినిమాలు



## టాలీవుడ్‌లో సంప్రదాయనీ.. బాలీవుడ్‌లో సుద్దపూసనీ రోల్స్ చేస్తున్న క్యూట్ బ్యూటీ

టాలీవుడ్?లో స్ట్రాంగ్ ఉమెన్ క్యారెక్టర్స్ సెలక్ట్ చేసుకుంటూ తనకంటూ సెపరేట్ పాథ్ ఏర్పాట్ చేసుకుంటోన్న మృణాల్ ఠాకూర్‌ను మరో మధుబాల, మరో స్మితా పాటిల్ అంటూ దర్శకులు పొగిడేశారు. కానీ ఈ ఇమేజ్ డ్యామేజ్ చేసుకోవడానికి ఎక్కువ టైం తీసుకోలేదు మేడమ్. తాను హోమ్లీ హీరోయిన్ కాదని మరోసారి ప్రూవ్ చేసింది. టాలీవుడ్‌లో ఒకలా, బాలీవుడ్‌లో మరోలా కనిపిస్తూ తనలోని డ్యూయెల్ షేడ్స్ చూపించేస్తోంది ఈ సీతామహాలక్ష్మి. సీతారామంతో సీతామహాలక్ష్మిగా మృణాల్‌ను ఓన్ చేసేసుకున్నారు.. అదే టైంలో బాలీవుడ్?లో లస్ట్ స్టోరీస్2 వెబ్ సిరీస్‌లో బోల్డ్ కంటెంట్ అండ్ లిప్ కిస్ సీన్లతో టాలీవుడ్ ఆడియన్స్‌కు షాక్ ఇచ్చింది. విపరీతమైన నెగిటివిటీని మూటగట్టుకుంది. కానీ ఆ తర్వాత హాయ్ నాన్నతో కవర్ చేసేసింది. తాజాగా డెకాయిట్‌లో సరస్వతి, జూలియట్‌గా మరోసారి తన మార్క్ యాక్టింగ్‌తో ఫిదా చేసింది. దీంతో టీమ్ ఏంటీ.. స్టార్ ప్రొడ్యూసర్స్ అండ్ డైరెక్టర్స్ ఆమెను ప్రశంసలతో ముంచేశారు. తెలుగు ఇండస్ట్రీలో సంప్రదాయనీ రోల్స్ చేస్తోన్న మృణాల్.. బాలీవుడ్ వెళ్లే సరికి సుద్దపూసనీ రోల్స్ చేస్తూ ఇక్కడి ఆడియన్స్‌కు షాకిస్తోంది. ఆమె నెక్ట్స్ బాలీవుడ్ ఫిల్మ్ హే జవానీతో ఇష్క్ హోనా హైలో గ్లామర్ లుక్స్‌లో కనిపిస్తోంది మృణాల్. నార్త్ బెల్ట్‌కు తగ్గట్టుగా స్కిన్ షో చేస్తోంది. పూజా హెగ్డేతో పోటీ పడుతూ మరింత హోయలొలికిస్తోంది. వరుణ్ ధావన్‌తో కలిసి రొమాన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్‌తో నెట్టింట్లో ట్రోలర్స్‌కు పని కల్పించిన మృణాల్.. నెక్ట్స్ ఏ టాలీవుడ్ సినిమాతో ఇక్కడి ఆడియన్స్ కూల్ చేస్తుందో చూడాలి.

## ఘట్టమనేని వారసుడి గ్రాండ్ ఎంట్రీ

### ఆకట్టుకుంటున్న 'శ్రీనివాస మంగాపురం' టీజర్




సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఘట్టమనేని కుటుంబం నుంచి మరో మూడో తరం కథానాయకుడు వెండితెరకు పరిచయమవుతున్నారు. కృష్ణ పెద్ద కుమారుడు రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. బుధవారం సాయంత్రం ఈ చిత్ర టీజర్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ చిత్రానికి 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' చిత్రాల ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఇది తిరుపతి నేపథ్యంలో సాగే ఒక ప్యూర్ అండ్ ఇంటెన్స్ లవ్ స్టోరీగా అనిపిస్తోంది. 'మంగ నీది కాదు వాసు బాబు' అనే డైలాగ్‌తో మొదలై, 'మంగ లేకుండా ఈ శ్రీను గాడు తిరుపతి వదిలి వెళ్లే ప్రసక్తే లేదు' అని హీరో చెప్పే డైలాగ్ వరకు టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మొదటి సినిమాతోనే జయకృష్ణ మాస్ అండ్ రస్టిక్ లుక్‌లో ఆకట్టుకున్నారు. తన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు డైలాగ్ డెలివరీలో తాత, బాబాయ్‌ల ఛాయలు కనిపిస్తున్నాయని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. టీజర్‌లో ఆమె గ్లామర్ మరియు హీరోతో కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచాయి. ఈ సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపిస్తున్నారు. టీజర్ చివరలో ఆయన ఇచ్చిన ఎంట్రీ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. అశ్విని దత్ సమర్పణలో, పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

### భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి



రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

## నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి



భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.



## వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.



# ఇంత ఖరీదైన తప్పులు...
# రూ. 84 లక్షల జరిమానా?



ఐపీఎల్ 2026లో ఇప్పటివరకు 23 మ్యాచ్‌లు జరిగాయి. ఇప్పటివరకు, బీసీసీఐ 5 జట్ల కెప్టెన్‌లకు జరిమానా విధించింది. వాస్తవానికి, ఈ ఐదు జట్ల కెప్టెన్‌లు నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమయ్యారు. అందువల్ల, ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు బీసీసీఐ ఈ ఐదుగురు కెప్టెన్‌లకు జరిమానా విధించింది. ఈ నియమాన్ని రెండుసార్లు ఉల్లంఘించిన శ్రేయస్ అయ్యర్, ఈ ఐదు జట్ల కెప్టెన్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్‌కు ఇప్పటివరకు రూ. 36 లక్షల జరిమానా విధించారు. అతని కెప్టెన్సీలో, పంజాబ్ జట్టు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై స్లో ఓవర్లు వేసింది. అయ్యర్‌కు మొదటిసారి రూ. 12 లక్షలు, రెండోసారి రూ. 24 లక్షల జరిమానా విధించారు. తన ఓవర్‌ను సమయానికి పూర్తి చేయనందుకు గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కూడా జరిమానా విధించారు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గిల్ జట్టు ఒక నెమ్మదైన ఓవర్ వేసింది.ఇక చెన్నై సూపర్ కింగ్స్ జట్టు విషయానికొస్తే, వారు ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నెమ్మదిగా ఓవర్లు వేశారు. దీని ఫలితంగా, సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా విధించారు. ఐపీఎల్ 2026లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు జరిమానా కూడా విధించారు. ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఈ నిబంధనను ఉల్లంఘించినందుకు ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఆ మ్యాచ్‌లో ముంబై ఘోర పరాజయాన్ని చవిచూసింది.

# డికాక్ సెంచరీ వృథా..
# పంజాబ్ దెబ్బకు ముంబై కూలింది!

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఎదురుదెబ్బలు కొనసాగుతుండగా, పంజాబ్ కింగ్స్ మాత్రం తన అజేయమైన ఫామ్‌ను కొనసాగిస్తూ వాంఖడే స్టేడియంలో మరో ఘనవిజయాన్ని నమోదు చేసింది. హోరాహోరీగా సాగుతుందనుకున్న ఈ పోరులో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో, ముంబై నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్యం కూడా చిన్నబోయింది. క్వింటన్ డికాక్ వీరోచిత సెంచరీతో ముంబై భారీ స్కోరు సాధించినప్పటికీ, బౌలింగ్ విభాగంలో నెలకొన్న లోపాలు ఆ జట్టును మళ్లీ ఓటమి పాలు చేశాయి. ముఖ్యంగా పంజాబ్ బ్యాటర్ల దూకుడు ముందు ముంబై స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సైతం చేతులెత్తేయడం అభిమానులను విస్మయానికి గురిచేసింది. టాస్ గెలిచిన పంజాబ్ మొదట ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ముంబై ఇన్నింగ్స్ ఆరంభంలోనే అర్ష్‌దీప్ సింగ్ దెబ్బకు రికెల్టన్, సూర్యకుమార్ యాదవ్ పెవిలియన్ చేరడంతో ముంబై కష్టాల్లో పడింది. అయితే ఓపెనర్ క్వింటన్ డికాక్ బాధ్యతాయుతంగా ఆడుతూనే, మరోవైపు నమన్ ధీర్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. డికాక్ కేవలం 60 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నమన్ ధీర్ కూడా అర్ధ సెంచరీతో రాణించడంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 195 పరుగుల భారీ స్కోరు సాధించింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ కేవలం 22 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య , ప్రభ్‌సిమ్రాన్ సింగ్ తొలి ఓవర్ నుంచే విరుచుకుపడ్డారు. దీపక్ చాహర్ వేసిన మొదటి ఓవర్‌లోనే 21 పరుగులు రావడంతో ముంబై బౌలర్లు ఒత్తిడికి లోనయ్యారు. ఆర్య (15), కానలీ (17) త్వరగానే అవుటైనప్పటికీ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ మాత్రం ముంబై బౌలర్లను ఒక ఆటాడుకున్నాడు. కేవలం 39 బంతుల్లో 80 పరుగులు చేసిన ప్రభ్‌సిమ్రాన్ తన ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. అతనికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జతవవడంతో పంజాబ్ విజయం నల్లేరుపై నడకలా మారింది. శ్రేయస్ 35 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టును విజయానికి చేరువగా తీసుకెళ్లాడు.ముంబై బౌలింగ్ విషయానికి వస్తే, బుమ్రా 4 ఓవర్లలో 41 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం ఆ జట్టుకు పెద్ద మైనస్‌గా మారింది. ఐపీఎల్ 2026లో బుమ్రా వికెట్ల కోసం ఇంకా నిరీక్షిస్తుండటం జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. శార్దూల్ ఠాకూర్, హార్దిక్ పాండ్యా కూడా పంజాబ్ బ్యాటర్లను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. చివరికి పంజాబ్ మరో 21 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వరుస విజయాలతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం వైపు దూసుకెళ్తుండగా, ముంబై మాత్రం బౌలింగ్ , ఫీల్డింగ్ వైఫల్యాలతో పట్టికలో అట్టడుగున కొనసాగుతోంది.



# ఒక్క పరుగు దూరంలో ఆగిన రికార్డ్!
# 49 వద్ద కోహ్లి అవుట్.. నిరాశలో అనుష్క శర్మ!!

లక్నో సూపర్ జెయింట్స్ (లా+)తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ పోరులో ఆర్‌సీబీ బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించి జట్టుకు సులభతరమైన విజయాన్ని అందించారు. ఇక ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. మొదటి నుంచే దూకుడుగా ఆడిన కోహ్లీ 34 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 49 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ తృటిలో ఓ రికార్డును మిస్ చేసుకున్నాడు. తన 66వ ఐపీఎల్ హాఫ్ సెంచరీకి కేవలం ఒక పరుగు దూరంలో పెవిలియన్‌కు చేరుకున్నాడు. అవేష్ ఖాన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి లాంగ్ ఆన్ వద్ద నికోలస్ పూరన్‌కు చిక్కాడు. కోహ్లీ అవుటైన సమయంలో స్టేడియంలో భార్య అనుష్క శర్మ తీవ్ర నిరాశకు గురైంది. ఈ దృశ్యం కెమెరాలకు చిక్కిందిఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు ఆర్‌సీబీ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. ఈ సీజన్‌లో లక్నోకు ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. మిచెల్ మార్ష్ (40), ఆయుష్ బదోని (38) మినహా మిగిలిన వారెవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ఆర్‌సీబీ బౌలర్లలో రసిఖ్ సలామ్ దార్ (4/24) నాలుగు వికెట్లతో చెలరేగగా, భువనేశ్వర్ కుమార్



మూడు, కృనాల్ పాండ్యా రెండు వికెట్లు తీసి లక్నోను దెబ్బకొట్టారు. 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి 'ఛేజ్ మాస్టర్' విరాట్ కోహ్లీ 49 పరుగులు చేశాడు. కోహ్లీ నిష్క్రమించిన తర్వాత కెప్టెన్ రజత్ పాటిదార్ (27), వికెట్ కీపర్ జితేష్ శర్మ (23) వేగంగా పరుగులు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చారు. దీంతో ఆర్‌సీబీ కేవలం 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నప్పటికీ జట్టును ఓటమి నుంచి తప్పించలేకపోయాడు. ఈ విజయంతో ఆర్‌సీబీ టోర్నీలో తన జోరును కొనసాగిస్తోంది.

# అంతర్జాతీయ అరంగేట్రం..
## ఆ స్టార్ ఆటగాళ్ల టీ20 స్థానం ప్రమాదంలో..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరోసారి యువ ప్రతిభకు వేదికగా నిలుస్తోంది. ఇటీవల ప్రఫుల్ హింగే, సకిబ్ హుస్సేన్ వంటి కొత్త ఆటగాళ్లు రాణించిన నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పై పడింది. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రానికి దగ్గరయ్యాడు. కేవలం 12 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్ లోనే సూర్యవంశీ 452 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 228.28 చూస్తే వైభవ్ బౌలర్లపై ఎలా విరుచకపడుతాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ దూకుడుతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన వైభవ్, ఐర్లాండ్ పర్యటనకు ఎంపికయ్యే అవకాశాలు బాగా కనిపిస్తున్నాయి.

ఇదే నిజమైతే.. కేవలం 15 ఏళ్ల వయసులోనే సూర్యవంశీ టీమ్ ఇండియాలోకి వస్తే, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టి, భారత జట్టుకు ఆడిన అతి పిన్న వయస్కుడిగా రికార్డ్ ను దక్కించుకుంటాడు. టెండూల్కర్ 16 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన విషయం తెలిసిందే. అయితే, అతని ఎంపికలో ప్రధాన సమస్య టాప్ ఆర్డర్ లో చోటు కల్పించడం. ప్రస్తుతం టీమిండియాకు అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్ డ్యాషింగ్ ఓపెనర్లు ఉండనే ఉన్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 విజయానంతరం వీరు జట్టుకు మరింత కీలకంగా మారారు. అయితే సాధారణంగా ఐర్లాండ్ పర్యటనలో సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చి, కొత్త ఆటగాళ్లను పరీక్షించే అవకాశం బీసీసీఐ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్లకు రెస్ట్ ఇస్తే సూర్యవంశీ ఓపెనర్ గా ఆడే అవకాశం దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే అతి త్వరలో అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్ కెరియర్ లో భారీ మార్పులు రానున్నాయి. చుడాలిమరి సెలెక్టర్లు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో..

# జాతీయ యాంటీ డోపింగ్ ఏజెన్సీ జాబితాలోకి అక్షర్ పటేల్, అభిషేక్ శర్మ..!

ఐపీఎల్ 2026 జరుగుతున్న సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత జాతీయ యాంటీ డోపింగ్ ఏజెన్సీ తాజాగా విడుదల చేసిన రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ జాబితాలో అక్షర్ పటేల్ అభిషేక్ శర్మలను చేర్చింది. ఈ నిర్ణయంతో ఇప్పటి నుండి ఇద్దరు ఆటగాళ్లపై కఠినమైన యాంటీ డోపింగ్ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వైస్ కెప్టెన్ అభిషేక్ శర్మ ఇకపై తమ లొకేషన్ వివరాలను నిరంతరం అందిస్తూ, పరీక్షలకు సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది. =పూలో చేరడం అంటే.. ఆటగాళ్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండటం. ఈ జాబితాలో ఉన్న క్రీడాకారులు ప్రతిరోజూ తమ ఉన్న ప్రదేశం వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. దీంతో ఎప్పుడైనా అవుట్-ఆఫ్-కాంపిటిషన్ టెస్టింగ్ నిర్వహించడానికి అధికారులు సులభంగా వీలుపడుతుంది.

Printed, Published and owned by Vakiti Ramesh, Printed Mani Raghava Printers #A-20, Vambay Colony, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy Dist, Telangana. Published H.No.2-1-108/1, 2nd Floor, Upper pally, Rajendra Nagar, Ranga Reddy Dist.TG-48, Editor Vakiti Jyothi, Cell : 8008887362, RNI NO:TELTEL/2023/85625, Email-telanganakanukatelugudaily.com